Registered No. HSE-49. [Price : Rs.1-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 11] AMARAVATI, WEDNESDAY, 6th FEBRUARY, 2019.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 6th February, 2019.

## L. A. BILL No. 11 of 2019.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) ACT, 2016.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India as follows,-

1. (1). This Act may be called the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Act, 2019. Short title and commencement.

   (2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

2. In the Principal Act, in the schedule after serial no.6 in columns (1),(2),(3) and (4), the following entries shall be added, namely,- Amendment to Shedule. Act No.3 of 2016.

| "(1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 7. | Veltech University, Chittoor District, Andhra Pradesh. | R.S.Trust Santi Sudha New No.38,old No24 Arch Bishop Mathias Avenue, Chennai- 600028, Tamilnadu. | 24.10.1997 |
| 8. | Bharatiya Engineering Science and Technology innovation University, AnantapuramuDistrict, Andhra Pradesh. | Gatti Valley Educational Foundation, B-1404, Nagarjuna Aster Park, Yelahanka New Town, Banagalore, Karnataka-560064. | 13.04.2017" |

## STATEMENT OF OBJECTS AND REASONS

In order to develop Andhra Pradesh into a "Knowledge and Educational Hub" of global standards, and to provide high quality, research oriented and industry relevant education and to establish educational institutions of international standards and achieve national objectives of better access, equity and excellence in higher education, the Legislature of the State have enacted "The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016" for establishment of Private Universities in the State. The Act came into force with effect from 25th January 2016.

As per Section 10(4) of the A.P. Private Universities Act, 2016 the Sponsoring Bodies of these Universities have to fulfill the terms and conditions as stated in their Letter of Intent and report compliance to the Government. Further more as per Section 10(5) of the Act, the compliance reports have to be verified by the expert committee before inclusion of the universities in the schedule of the Act.

In this regard, the Sponsoring Bodies of two Universities namely R.S. Trust for establishment of Veltech University, Gatti Valley Educational Foundation for the establishment of Bharatiya Engineering Science and Technology Innovation University, have submitted their compliance reports to the Government. The compliance reports have been scrutinized by the Department's Chartered Accountants as per the Department's check-list for compliance.

The Expert Committee have verified the compliance reports of the Sponsoring Bodies of two Universities namely R.S. Trust for establishment of Veltech University, Gatti Valley Educational Foundation for the establishment of Bharatiya Engineering Science and Technology Innovation University, members of the Expert Committee' made certain observations, response to which has been obtained from the sponsoring body and the same has been checked by the Department.

Accordingly, it has been decided to amend the A.P.Private Universities ( Establishment and Regulation) Act, 2016 ( Act No.3 of 2016) suitably.

This Bill seeks to effect to the above decision.

**GANTA SRINIVASA RAO**
MINISTER FOR HUMAN RESOURCE DEVELOPMENT

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**GANTA SRINIVASA RAO**
MINISTER FOR HUMAN RESOURCE DEVELOPMENT

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY.**

The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment)) Bill, 2019, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**GANTA SRINIVASA RAO**
MINISTER FOR HUMAN RESOURCE DEVELOPMENT

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, ఫిబ్రవరి 6వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 11వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోకి రావలెను.

2. ప్రధాన చట్టములోని అనుసూచిలో 6వ వరుస సంఖ్య తరువాత (1)(2)(3) మరియు (4) గడులలో ఈ క్రింది నమోదులను చేర్చవలెను, అవేవనగా,- అనుసూచికి సవరణ. 2016లో 3వ చట్టము.

| "(1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 7 | వెల్‌టెక్ విశ్వవిద్యాలయము, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. | ఆర్.ఎస్. ట్రస్ట్ శాంతిసుధ కొత్త నెం.38, పాత నెం.24 ఆర్చ్ బిషప్ మథియాస్ అవెన్యూ, చెన్నై - 600028, తమిళనాడు | 24-10-1997 |
| 8 | భారతీయ ఇంజనీరింగు సైన్సు మరియు సాంకేతిక విజ్ఞాన వినూత్న కల్పన విశ్వవిద్యాలయము, అనంతపురము జిల్లా, ఆంధ్రప్రదేశ్. | గట్టి వ్యాలీ ఎడ్యుకేషనల్ ఫౌండేషను, బి-1404 నాగార్జున ఏస్టర్ పార్క్, ఎలహంక న్యూ టౌన్, బెంగళూరు - 560064. కర్ణాటక. | 13-04-2017". |

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ప్రమాణాలతో "విజ్ఞాన మరియు విద్యా ప్రధాన కేంద్రంగా" అభివృద్ధి చేయడానికి, అధిక నాణ్యత, పరిశోధన ప్రాముఖ్యతగల మరియు పరిశ్రమ సంబంధిత విద్యను అందించడానికి, అంతర్జాతీయ ప్రమాణాలుగల విద్యా సంస్థలను స్థాపించడానికి మరియు ఉన్నత విద్యలో మెరుగైన సౌలభ్యం సమధర్మం మరియు విశిష్టతగల జాతీయ లక్ష్యాలను సాధించడానికి గాను రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయములను స్థాపించడానికై రాష్ట్ర శాసనమండలి "ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016"ను తీసుకువచ్చింది. సదరు చట్టం 25, జనవరి 2016 నుండి అమలులోకి వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టం, 2016లోని 10(4) పరిచ్ఛేదం ప్రకారం ఈ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రాయోజిత సంస్థలు తమ అంగీకార పత్రంలో తెలియచేసిన నిబంధనలు మరియు షరతులను నెరవేర్చి వాటిని పాటించినట్లుగా ప్రభుత్వానికి నివేదించాలి. అంతేకాకుండా ఇంకనూ, చట్టంలోని 10(5) పరిచ్ఛేదం ప్రకారం చట్టం అనుసూచిలో విశ్వవిద్యాలయాలను చేర్చటానికి ముందుగా నిపుణుల కమిటీ అట్టి పాటింపు నివేదికలను సరిచూడవలసి ఉంటుంది.

ఈ విషయంలో రెండు విశ్వవిద్యాలయాల యొక్క ప్రాయోజిత సంస్థలు అంటే, వెల్‌టెక్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి ఆర్.ఎస్.ట్రస్ట్, భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ మరియు సాంకేతిక విజ్ఞాన వినూత్న కల్పన విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి గట్టి వ్యాలీ విద్యా ఫౌండేషన్‌లు తమ పాటింపు నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాయి. పాటింపు కొరకు శాఖ చెక్-లిస్ట్ ప్రకారం శాఖకు చెందిన ఛార్టెడ్ అకౌంటెంట్లు పాటింపు నివేదికలను పరిశీలించారు.

రెండు విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రాయోజిత సంస్థలు అంటే, వెల్‌టెక్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి ఆర్.ఎస్.ట్రస్ట్, భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ మరియు సాంకేతిక విజ్ఞాన వినూత్న కల్పన విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి గట్టి వ్యాలీ విద్యా ఫౌండేషన్‌ల పాటింపు నివేదికలను నిపుణుల కమిటీ సరి చూసింది. నిపుణుల కమిటీ సభ్యులు కొన్ని పరిశీలనలను చేసారు. దానికి స్పందించి ప్రాయోజిత సంస్థ నుండి పొందడం జరిగింది. దానిని శాఖ తనిఖీ చేసింది.

ఆ ప్రకారంగా, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టం, 2016 (2016లోని 3వ చట్టం)ను తగు విధంగా సవరించాలని నిర్ణయించడం జరిగింది.

పై నిర్ణయాన్ని అమలు చేయడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

గంటా శ్రీనివాసరావు,
మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2), అందులో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలా వరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

గంటా శ్రీనివాసరావు,
మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 91వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

గంటా శ్రీనివాసరావు,
మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి.

ఎం. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

----- X -----

Printed and Published by the Commissioner of Printing, Government of Andhra Pradesh, at A.P. Legislative Assembly Press, Velagapudi, Amaravati.